

# కబీర్ జ్ఞానదీపికలు

## - గాయత్రి

తొలి పలుకు

భారతీయ తాత్త్విక చరిత్రలో, ఆసక్తికలిగించే వ్యక్తిత్వాలలో, కబీరు ఒకరు. శరీరాడంబరాలను తృణీకరించినప్పటికీ, ఆయన సన్యాసి కాదు, గృహస్థుడే. గృహస్థ జీవన ప్రాశస్త్యాన్ని, అది ప్రేమ, ముక్తికి అందిచే అవకాశాలనీ, పరమోత్కృష్టమైన సత్యాన్ని పొందాలనే మానవ తృష్ణ తీరే రంగస్థలంగా తన గీతాలలో అభివర్ణించాడు. తన జీవితపు తొలినాళ్ళలోనే హిందూ సాధువైన రామనందులకు శిష్యుడైనారు. ఆధ్యాత్మిక సాధనలో అత్యున్నత శిఖరాలు అధిష్ఠించి, ఆ సాధనా క్రమంలో తను పొందిన అనుభూతులను తన మాతృ భాష హిందీలో గీతాగానాలాలపించేవారు. అలా పాడుకొన్న ఎన్నో గీతాలను భారతీయ ఆధ్యాత్మికలోకం ప్రోది చేసుకొని హృదయాలలో దాచుకొన్నది. అటువంటి గీతాలలో ఒక 100 గీతాలను విశ్వకవీంద్రులైన రవీంద్రనాథ్ ఠాగూర్ వారు ఎన్నుకొని, ఆంగ్ల భాషలోని అనువాదం చేశారు. రవీంద్రులపై ఈ గీతాల ప్రభావమెంతగా ఉన్నదో ఈ అనువాదాన్ని చదివితే అర్థమౌతుంది. ఆయన గీతాంజలి గీతాలకు ఒక విధంగా కబీరు తత్త్వచింతనే ప్రేరణయేమో అనిపిస్తుంది. ఈ ఆంగ్ల అనువాదాన్ని ఆధారం చేసుకొని, ప్రస్తుత అనువాదం తెనుగులో చేయబడ్డది.

కబీరు గీతాలు భక్తి భావకుసుమాలే కాదు, అధ్యాత్మిక భావనా శక్తి తరంగాలు కూడా. సర్వవ్యాపకుడైన పరమాత్మకు పరిమిత దృక్పథంతో అవధులనేర్పరచడం అంగీకారం కాదాయనకు. పరిమితుడైన మానవుడు అపరిమితుడైన పరమాత్మను దర్శించే క్రమంలో ఏర్పడే అవరోధాలను ఎలా అధిగమించాలో ప్రకటించారు. అనేక యోగ సాధనా రహస్యాలనుకూడా సరళీకరించి గీతాలుగా మలచాడు. భగవదారాధనంలో తాను ప్రేయసిగా, సతిగా, దాసునిగా, ఫకీరుగా, పశువుగా, పక్షిగా, నదిగా అనేక రూపాలుగా మారిపోయి, పరంధాముణ్ణి ప్రియునిగా, ప్రభువుగా సేవిస్తారు. తను మాత్రమే తరించాలనికాదు, తన అనుభవాలను తోటి మానవులతో పంచుకొంటూ, ఉత్తేజపరుస్తూ గీతా ప్రస్థానం చేశారు. ఎంత చిన్ని చిన్ని సున్నితమైన భావనలో, ఎంత మధురమైన అనుభూతులో ఆయన పాటల పూదోటలో పరిమళించాయి. పరమాత్మపై ఊహాగానాలు అవసరంలేదు, ప్రయత్నిస్తే సత్యానుభూతి అంతరంగంలోనే సాధ్యమౌతుందంటారు. సాధనామార్గంలో గురువు పాత్రపై అపారమైన నమ్మకముందాయనకు. సద్గురువుల ఉపేక్షను సహింపడాయన. తన గురువులైన రామానందులపై ఎన్ని మార్లో కృతజ్ఞతాపూర్వక భక్తిని చాటుకొన్నారు.

సద్గురువులు శ్రీ శృంగేరి శ్రీ శారదాపీఠాధిపతులైన శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహాస్వామి వారి పాదపద్మాలు సేవించుకొన్న తరువాత ప్రచోదనమొందిన మనస్సుతో గురు అనుగ్రహానుపాత్రంగా చేసిన తొలి కవితానువాద సంకల్పమిది. గురుదైవానికి కృతిపురస్కరంగా నమస్సుమాంజలులర్పిస్తున్నా. పడుతూ, లేస్తూన్న తరంగాల్లాంటి జీవితంలో ఇది ఒక ఆధారం. ఇది మరిన్ని ఆరాధనా కుసుమాలను వికసింపచేస్తే, జీవితం ధన్యమైనట్లే.

నను గన్నతల్లి, నా అభ్యుదయమే తన జీవిత సర్వస్వంగా అనుదినం ఆకాంక్షించే, మా యమ్మ సీతామహాలక్ష్మికి ఈ కవనం అంకితం చేస్తున్నా.

ఈ అనువాదాన్ని తమ "కౌముది" ప్రముఖ అంతర్జాల తెలుగు మాసపత్రికలో ధారావాహికంగా ప్రచురించేందుకు అంగీకరించిన మిత్రులు శ్రీ కిరణ్ ప్రభ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలావిష్కరిస్తూ,

'గాయత్రి'

(గత సంచిక నుంచి కొనసాగింపు)

## XXIII

II. 40. *tinwir sâñjh kâ gahirâ âwai*

THE shadows of evening fall thick and deep, and the darkness of love envelops the body and the mind.
Open the window to the west, and be lost in the sky of love;
Drink the sweet honey that steeps the petals of the lotus of the heart.
Receive the waves in your body: what splendour is in the region of the sea!
Hark! the sounds of conches and bells are rising. {p. 73}
Kabîr says: "O brother, behold! the Lord is in this vessel of my body."

సాయంకాలపు నీడలు

చిక్కగా దట్టంగా

చీకటి

శరీరాన్ని, మానసాన్ని అవరించింది

పడమటి గవాక్షం తెరిచి

ప్రేమాకాశంలో లయమై పోనీ

హృదయ పద్మం రేకులనుండి

జాలువారే తీయని మకరందాన్ని గ్రోలుతూ

తనువులోకి తరంగ ప్రవాహాన్నిఆహ్వానిస్తూ

ఏమాద్భుత తేజో ప్రాంతమది సంద్రంలో!

## XXIV

II. 48. *jis se rahani apâr jagat men*

MORE than all else do I cherish at heart that love which makes me to live a limitless life in this world.
It is like the lotus, which lives in the water and blooms in the water: yet the water cannot touch its petals, they open beyond its reach.
It is like a wife, who enters the fire at the bidding of love. She burns and lets others grieve, yet never dishonours love.
This ocean of the world is hard to cross: its waters are very deep. Kabîr says: "Listen to me, O Sadhu! few there are who have reached its end."

నీటిలోనే ఉంటూ వికసిస్తున్నా

నీరు తాకలేని, అందుకోలేని

తామర పద్మం లా

తనువు దగ్ధమౌతున్నా

ఇతరులు రోదిస్తున్నా

ప్రేమను నిరాదరించలేని సతిలా

ఈ భువిలో నా జీవనాన్ని

అనంతగా మలచిన ప్రేమనే

అన్నింటా మిన్నగా కోరుతున్నా

భవసాగర తరణం బహు కష్టం

చాలా లోతైనది

కబీరు అంటాడు – "విను సాధూ, దాని ఆవలి తీరం చేరేది కొద్ది మందే."

## XXV

II. 45. *Hari ne apnâ âp chipâyâ*

MY Lord hides Himself, and my Lord wonderfully reveals Himself:

My Lord has encompassed me with hardness, and my Lord has cast down my limitations.

My Lord brings to me words of sorrow and words of joy, and He Himself heals their strife.

I will offer my body and mind to my Lord: I will give up my life, but never can I forget my Lord!

దాగి ఉంటాడు నా 'ప్రభువు'

అంతలోనే ఆశ్చర్యంగా

ప్రకటిత మవుతూనూ

గాఢంగా నన్నావరిస్తూ

అవధుల్ని చెరిపేస్తున్నాడు 'ప్రభువు'

సుఖదుఃఖాల సందేశాలని తెస్తూ

వాటి గాయాలని మాన్పుతోన్నాడు నా 'ప్రభువు'

తనువునూ మనసునూ 'ప్రభువు'కే అర్పిస్తున్నా

జీవితం ముగిసినా మరువబోను నా 'ప్రభువు'ను

## XXVI

II. 75. *ônkâr siwae kôî sirjai*

ALL things are created by the Om;

The love–form is His body.

He is without form, without quality, without decay:

Seek thou union with Him! {p.75}

But that formless God takes a thousand forms in the eyes of His creatures:

He is pure and indestructible,

His form is infinite and fathomless,

He dances in rapture, and waves of form arise from His dance.

The body and the mind cannot contain themselves, when they are touched by His great joy.

He is immersed in all consciousness, all joys, and all sorrows;

He has no beginning and no end;

He holds all within His bliss.

ఓంకారమే సర్వానికీ మూలం
'ఆతని' తనువే రూపుదిద్దిన ప్రేమ
నిరాకారుడు, నిర్గుణుడు
అవ్యయు'డాతడు'
'అతని'తో యోగాన్ని సాధించు
రూపం లేని దైవాన్ని
'అతడు' సృజించిన జీవులు
అనంత రూపాల్లో దర్శిస్తారు
'అతడు' పరిశుద్ధుడు, అవినాశి
అనంతుడు అగాధుడు
'అతని' నర్తన పారవశ్యంలో
రూపాలు తరంగాలుగా ఉద్భవిస్తాయి
'అతని' పాదాలంటిన ఆనందంలో
తనువూ మనసూ అవధులతిక్రమిస్తాయి
సర్వ చేతనలో, సంతోషంలో, బాధలోనూ
'అతడు' నిండియున్నాడు
ఆద్యంతాలు లే'వతని'కి – సర్వమూ 'ఆతని' పరమానందంలోనే

## XXVII

II. 81. *satgur sôî dayâ kar dînhâ*

IT is the mercy of my true Guru that has made me to know the unknown;
I have learned from Him how to walk without feet, to see without eyes, to hear without ears, to drink {p. 76} without mouth, to fly without wings;
I have brought my love and my meditation into the land where there is no sun and moon, nor day and night.
Without eating, I have tasted of the sweetness of nectar; and without water, I have quenched my thirst.
Where there is the response of delight, there is the fullness of joy. Before whom can that joy be uttered?
Kabîr says: "The Guru is great beyond words, and great is the good fortune of the disciple."

ఇది నా సద్గురు దయ
అగోచరం అవగతమైంది
పాదాల ప్రమేయం లేకుండా నడవడం
కనులు లేకున్నా చూడటం
చెవులు లేకున్నా వినడం
నోటి అవసరం లేకుండా త్రాగటం
రెక్కలు లేకున్నా ఎగరడం
అతని నుంచే నేర్చుకొన్నా
రవి చంద్రులూ, పగలూ రేయీ లేని
దేశంలోకి నా ప్రేమను, ఆరాధనను తీసుకొచ్చా
గ్రోలకుండానే, అమృత మాధుర్యం ఆస్వాదిస్తున్నా
నీరు లేకుండానే, నా దాహం తీరుతోంది
ఆనందపు ప్రతిస్పందన ఎక్కడో
అక్కడ సంతోషం పరిపూర్ణం
ఎవరిముందు ఆ సంతోషాన్ని ప్రకటించడం
కబీరు అంటాడు
"మాటలకందనిది గురువు ఔన్నత్యం
శిష్యునికది మహా పెన్నిధి"

(కొనసాగింపు వచ్చే సంచికలో)

COMMENTS